శ్రీకాళహస్తికి మహర్దశ



హాజరైన పట్టణ ప్రముఖులు, ప్రజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- రూ.29కోట్లతో పంచ వంతెనలను కలుపుతూ శివం టు శివం రోడ్డు
- రూ.4.5కోట్లతో స్వర్ణముఖి ఎడమవైపు కట్ట సుందరీకరణ
- రూ.3.20కోట్లతో కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి పట్టణానికి మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పంచ వంతెనలను కలుపుతూ రూ.29కోట్లతో శివం టు శివం రోడ్డు పనులకు, రూ.4.5కోట్లతో స్వర్ణముఖి ఎడమవైపు కట్ట సుందీరకరణ పనులకు, రూ.3.20 కోట్లతో కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తరువాత ప్రజల్లోనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశానని తెలిపారు. ఖర్జూరపండ్లు అమ్మేవారిలా బొజ్జల కుటుంబం సంవత్సరానికి ఒకసారి వచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలతో ఆడుకుంటోందని ఆరోపించారు. తనను శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు 40వేల మెజారిటీతో గెలిపించారని, వారి రుణం తీర్చుకునే అవకాశం తనకు వచ్చిందన్నారు. అందులో భాగంగానే కరోనా కష్టకాలంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహాయ కార్యక్రమాలను కొనసాగించానని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.

ట్రాఫిక్ సమస్యకు స్వస్తి

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతోందని, నిత్యం 30వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి శివం టు శివం రోడ్డును ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే మధు పేర్కొన్నారు. అలాగే కనకదుర్గమ్మ ఆలయంపై ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారిని ప్రశాంతంగా దర్శించుకునేలా ప్లాట్‌ఫాం విస్తరణ పనులను చేపట్టామని తెలిపారు. స్వర్ణముఖి నది ఎడమ కరకట్టపై ఇదివరకే రూ.11కోట్లతో ఫ్లడ్‌వాల్ నిర్మించామన్నారు. దానిపై సుందీరకరణ పనులకు నేడు భూమి పూజ చేశామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఓ కుటుంబం కబంధ హస్తాల్లో శ్రీకాళహస్తి నలిగిపోయిందని, దానికి స్వస్తి పలికేందుకు ప్రజలకు తనకు అవకాశం ఇచ్చారన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇన్నేళ్లు హైదరాబాద్‌లో ఉన్న బొజ్జల కుటుంబం నేడు ఓట్ల కోసం డ్రామాలు మొదలుపెట్టాయన్నారు. బొజ్జల బృందమ్మ తన కుమారుడిని ఎమ్మెల్యేను చేయాలని నాటకాలు ప్రారంభించారని విమర్శించారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి సభ్యు లు, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మిద్దెల హరి, ప్రముఖులు జనార్దన్‌రావు పవార్, గుమ్మడి బాలకృష్ణయ్య, మధుసూదన్‌రావు, వడ్ల తాంగల్ బాలాజీప్రసాద్‌రెడ్డి, చంద్రయ్యశెట్టి, నంద, భాస్కర్, బుజ్జిమేస్త్రీ, కంఠా ఉదయ్, శివకుమార్ యాదవ్, పాలమంగళం ర వి, సాగీరాబీ, రుషేంద్రమణి, ధనలక్ష్మి, ఇంద్రజ, గణేష్, పసల కృష్ణయ్య, గాదిపాకుల కిరణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఎంపీ గురుమూర్తి పర్యటన

సత్యవేడు: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజక వర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ శుక్రవారం మండల కేంద్రంలో పర్యటిస్తారని మండల కన్వీనర్ కె.సుశీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు పట్టణంలోని భేరిశెట్టి కల్యాణ మండపంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లతో ఆత్మీయ పరిచయ సమావేశం జరుగుతుందన్నారు. అనంతరం 3గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. సంఘమిత్రలు, సంఘాల మహిళలు, వలంటీర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



భూమి పూజలో పాల్గొన్న పవిత్రారెడ్డి

రేణిగుంట: మండలంలోని వెంకటరెడ్డి కండ్రిగ, రేణిగుంట పట్టణం 5వ వార్డులో రూ.20లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా రేణిగుంట అభివృద్ధికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అధికంగా నిధులు కేటాయించి పనులు చేయించారన్నారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గత ఎన్నికల్లో రేణిగుంట మండలంలో అత్యధిక మెజారిటీనిచ్చి వైఎస్సార్ సీపీని గెలిపించారని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ టి.సంధ్యారాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, వైస్‌ఎంపీపీ సుజాత, కోఆప్షన్ సభ్యుడు హసన్, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జాన్‌బాబు, అబ్దుల్ ఖదీర్, రఫీవుల్లా, ఇరానీ ఖాదర్, ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు..

ఏర్పేడు: మండలంలోని ఎండీపుత్తూరులో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాల్గొననున్నారని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య గురువారం ఒక సంయుక్త ప్రకటలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

మృతుని కుటుంబానికి చేయూత




నగదు అందిస్తున్న శ్రీవాణిరెడ్డి

ఏర్పేడు: మండలంలోని సదాశివపురంలో మునెయ్య కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి ఆర్థికసాయం అందించారు. మునెయ్య (57) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం శ్రీవాణిరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేలు నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, నాయకులు వెంకటేష్, శేఖర్ రాజు, పారి నాగరాజు, రాంబత్తెయ్య తదితరు లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పిచ్చాటూరు: స్థానిక స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని అప్పంబట్టు, పిచ్చాటూరు ధర్మరాజుల గుడి, నింద్ర మండలంలోని కొప్పేడు గ్రామాల్లో ఎంపీ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత కళాకారులు ఆటపాటలతో ఆర్థిక అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పిచ్చాటూరు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ అంజాద్ అలీ మాట్లాడుతూ పథకాలు, పీఎం సురక్ష బీమా యోజనా, జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజనా, నగదు రహిత లావాదేవీలను వివరించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధు

శ్రీకాళహస్తి: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో వైఎస్సార్ సీపీ పట్టణ యువత అధ్యక్షుడు తలపా దామోదర్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, మార్కెట్ కమిటీచైర్మన్ మధు, నాయకులు జయదేవన్‌గిరి, మునిరాజా, వేలు, అంటోని, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలే ప్రచార సారథులు



మహిళలకు ఆసరా మెగా చెక్కును అందిస్తున్న ఎంపీ గురుమూర్తి



జగనన్నకు తోడుగా సిద్ధం అంటూ చేతులెత్తిన మహిళలు

నారాయణవనం: సంక్షేమ పథకాలన్నింటినీ మహిళల పేరునే అమలు చేస్తున్న సీఎం జగనన్నకు వారే స్టార్ క్యాంపైనర్లని తిరుపతి ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రంలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి అధ్యక్షతన నాలుగవ విడత ఆసరా నగదు పొందిన మహిళల ఆత్మీయ సమావేశానికి వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌తో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో 9,638 మంది మహిళలకు రూ.18,750 చొప్పున విడుదలైన ఆసరా మొత్తం రూ 7.78 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేసి, జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తోడు మరిన్నింటిని కలిపి 99 శాతం అమలు చేసిన ఏకైక ప్రజానాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. కుటుంబ ఆర్థిక ఎదుగుదల మహిళతోనే సాధ్యమవుతుందన్న నమ్మకంతో జగనన్న అన్ని పథకాలను వారి పేరునే అమలు చేసి ఫలాలను వారి ఖాతాలకే నేరుగా జమ చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్న ధ్యేయంతో పాలన చేస్తున్నారని తెలిపారు. 57 నెలల పాలనలో జగనన్న మహిళలు, రైతులు, నేతన్నల కోసం 127 సార్లు బటన్ నొక్కితే రానున్న ఎన్నికల్లో ఆయన కోసం ఒక్కసారి ఫ్యాన్ గుర్తుపై ఎంపీ అభ్యర్థికి ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థికి మరో ఓటుకు రెండు మార్లు బటన్ నొక్కి బలపరచాలని కోరారు. మరో మారు రాష్ట్రానికి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవడానికి అందరూ సిద్ధమేనా అంటూ పిలుపునివ్వడంతో మహిళలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సిద్ధం అంటూ నినాదాలు చేశారు.

రూ 10 లక్షల చెక్కు పంపిణీ

తన లివర్‌ను ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసి భర్త, మరమ్మగ్గ కార్మికుడు యువరాజును కాపాడుకున్న భార్య ఉమకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.10 లక్షల చెక్కును ఎంపీ గురుమూర్తి, రాజేష్ అందజేశారు. ఎంపీ గురుమూర్తి చొరవ తీసుకుని యువరాజ్, ఉమకు సీఎం సహాయ నిధి నుంచి రూ 10 లక్షలు మంజూరు చేయించి అందజేశారు. వారు ఈ సందర్భంగా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రేణులకు అండగా ఉంటాం

నారాయణవనం మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులకు అండగా ఉంటామని ఎంపీ గురుమూర్తి, సమన్వయకర్త నూకతోటి రాజేష్ హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం పార్టీ శ్రేణులతో, ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎదురయ్యే ఆటుపోట్ల నుంచి పార్టీ శ్రేణులను కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దత్తత తీసుకున్నారని, మంత్రి నేతృత్వంలో అందరం కలిసి పార్టీ పటిష్టతకు, రాబోవు ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ తీసుకు వచ్చేందుకు కలిసి పనిచేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నియోజకవర్గ నాయకులు బీరేంద్రవర్మ, మండల కన్వీనర్ సారకాయలు, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, నాయకులు అన్నాదొరై, పళనిరెడ్డి, గురుస్వామి, కైలాస కోన చైర్మన్ సుబ్రమణ్యం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, డ్వాక్రా మహిళలు, ఏపీఎం మమత, ఏపీవో సుకన్య, సీసీలు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మూషిక వాహనంపై గ్రామ దేవత పొన్నెమ్మ

నాగలాపురం: మండలంలోని సురుటపల్లి పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో కార్యనిర్వహణ అధికారి కె.రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో 11 రోజులపాటు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలిరోజు గురువారం ఆలయ నిర్వాహకులు గ్రామ దేవత పొన్నెమ్మకు విశేష అభిషేక పూజలు, అలంకరణలు చేశారు. తదనంతరం మహాసంకల్పం, మహా దీపారాధన నిర్వహించారు. 9 గంటలకు శ్రీవిఘ్నేశ్వర స్వామి వారికి అభిషేకం, సాయంత్రం 4 గంటలకు వాస్తుశాంతి, అంకురార్పణ ప్రక్రియ జరిపారు. రాత్రి 7 గంటలకు దేవత పొన్నెమ్మను మూషిక వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు చిత్ర రఘు, సత్య, ఆర్ఎస్ భవన్ నిర్వాహకులు రవీంద్ర, మునస్వామి, అజిత్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీకపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఒకటవ తేదీ శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు అత్యంత వేడుకగా జరుగనున్నాయి. ఈ మేరకు గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేపట్టారు. సాయంత్రం మూషిక వాహనంపై శ్రీవినాయక స్వామివారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. తర్వాత అర్చక పండితులు శాస్త్రబద్ధంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7.40 గంటలకు మీన లగ్నంలో చేపట్టే ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రో జూ ఉదయం రాత్రి వాహన సేవలు ఉంటాయి.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియెట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఉమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 109 మంది విద్యార్థులు ఇంటర్మీడియెట్ ప్రథమ, 69 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షల కోసం నాలుగు గదులు, తగినంత వెలుతురు, కరెంట్ సౌకర్యం, వైద్య సిబ్బంది, తాగునీటి వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మార్చి 15వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. శుక్రవారం ఫస్టియియర్ తెలుగు పరీక్ష జరుగుతుందని తెలిపారు. అలాగే ఏర్పేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 28 మంది ప్రథమ, 22 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శ్రీకాళహస్తిలోని వివిధ కళాశాలల కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నారని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సునీత చెప్పారు.

సీసీ కెమెరాల నిఘా

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. పరీక్షలు జరిగే గదుల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయిర్ పరీక్షలు 311మంది, సెకెండియర్ పరీక్షలు సంబంధించి 210మంది రాయనున్నట్లు తెలిపారు. ప్రతి గదిలో డెస్కులు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

సృజనాత్మకతను పెంచేందుకే సైన్స్ డే



నీరువాయిలో ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

పిచ్చాటూరు: ప్రయోగాల ద్వారానే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి హేమమాలిని అన్నారు. గురువారం అంతర్జాతీయ సైన్స్‌డేను మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎంఈఓలు హేమమాలిని, యుగంధర్ రాజు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు బహుమతులు అందించారు.

పోలియో నివారణకు రెండు చుక్కలు



సత్యవేడు: దాసుకుప్పంలో అవగాహన ర్యాలీ

సత్యవేడు: ఐదేళ్లలోపు పిల్లల్లో పోలియో నివారణకు తల్లిదండ్రులు స్పందించాలని, రెండు పోలియో చుక్కలు వేయించాలని దాసుకుప్పం పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మార్చి 3వ తేదీన జరుగనున్న పల్స్‌పోలియోపై శుక్రవారం పీహెచ్‌సీ పరిధిలోని వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. అవగాహన ర్యాలీ చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి



మృతదేహాన్ని తరలిస్తున్న కుటుంబ సభ్యులు

ఏర్పేడు: మండల కేంద్రానికి సమీపంలోని ఆధ్యాత్మిక కేంద్రమైన వ్యాసాశ్రమంలో గురువారం ఓ వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. సీఐ శ్రీరామ శ్రీనివాసులు అందించిన వివరాలు.. జంగారెడ్డిగూడెంకు చెందిన లత(70) కొంతకాలంగా వ్యాసాశ్రమంలో భక్తురాలిగా ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం బాత్‌రూంలో అనుమానాస్పదంగా మృతిచెందింది. తోటి భక్తురాళ్లు గుర్తించి ఆశ్రమ అధికారులకు సమాచారం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వారు సమాచారం అందించి, వారు రాగానే మృతదేహాన్ని అప్పగించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం





వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న పవిత్రారెడ్డి, ఇసుకతాగేలిలో కరపత్రాల అందజేత

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. గురువారం సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాగాలి పంచాయతీలోని పాగాలి, కృష్ణంపల్లె, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ నవరత్నాల పథకాల కింద ప్రతి ఇంటికి రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు లబ్ధి చేకూరినట్లు వివరించారు. కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని చెప్పారు. ఎన్నికల సమయంలో వచ్చే టీడీపీ, జనసేన నాయకులను నమ్మొద్దని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, నాయకులు పెంచల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లోకనాథరెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు.. సంక్షేమ వారధులు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వలంటీర్లు సంక్షేమ వారధులుగా నిలుస్తున్నారని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ, వార్డు వలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర, సేవామిత్ర పురస్కారాల ప్రదానం జరిగింది. ఆమె మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా అర్హులైన పేదలకు వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను అందతున్నట్లు తెలిపారు. కరోనా వేళ వలంటీర్లు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఏర్పేడు మండలంలో 294 సేవామిత్ర, 5 సేవారత్న, ఒక సేవా వజ్ర పురస్కారాలను ప్రదానం చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, నాయకులు వెంకటకృష్ణారెడ్డి, మునికృష్ణారెడ్డి, రామయ్య ఆచారి, మునిరత్నం నాయుడు, రామ్మూర్తి, సిద్ధయ్య, ప్రభాకర్‌రెడ్డి, ప్రభు, రమేష్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గంగాధరం

పిచ్చాటూరు: మండలంలోని రామాపురం ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై వెంగళత్తూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. వ్యవసాయ పద్ధతులను ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం వివరించారు. ఈ పద్ధతిలో సాగుకు అవసరమైన ఘన, ద్రవ నీవామృతం, వేపనూనె తయారీని క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు. ప్రకృతి సాగువల్ల మానవాళికి, భూమికి కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

శరవేగంగా భూముల రీసర్వే

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కంచనపుత్తూరు గ్రామ రెవెన్యూలో భూముల రీసర్వే శరవేగంగా జరుగుతుంది. గురువారం డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబునాయుడు మాట్లాడుతూ భూవివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో రీసర్వే రైతులకు ఓ వరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో వ్యవసాయ, గ్రామకంఠం స్థిరాస్తుల సర్వే జరుగుతుందన్నారు. భూముల రీ సర్వేలో అన్ రిజిస్టర్, వంశపారంపర్య భూములను గుర్తించి రికార్డుల్లో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామని, పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సాగులో ఉన్నవారి పేరుపై భూమికి పాసుపుస్తకాలు వస్తాయని, ఆన్‌లైన్‌లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని, హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. కంచనపుత్తూరు గ్రామ రెవెన్యూలో 2200 ఎకరాల భూమి ఉందని, అందులో 1900 ఎకరాల సర్వే పూర్తయ్యిందన్నారు.

మహిళా వర్సిటీలో కల్చరల్ ఫెస్ట్

తిరుపతి సిటీ : పద్మావతీ మహిళావర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వ తేదీ నుంచి వర్సిటీలో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్ నిర్వహించనున్నారు. పండుగ వాతావరణంలో జరగనున్న ఈ కార్యక్రమానికి దేశంలో పలు విశ్వవిద్యాలయాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో భాగంగా గురువారం వర్సిటీలో వీసీ డి భారతి ఆధ్వర్యంలో కల్చరల్ ఫెస్ట్ పోస్టర్లను, బ్రోచర్లను, వెబ్‌సైట్‌ను, ఫెస్ట్ టీజర్‌ను విడుదల చేశారు. రిజిస్ట్రార్ రజిని, కన్వీనర్ ఆర్ ప్రియదర్శినీ, అధ్యాపకులు పాల్గొన్నారు.